REG.No.M.2185 REG.No.N45

The First Telgu Bi-weekly in Andhra Desa, The only Telugu New Paper for H E H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కను

1-3143

GOLAKONDA PATRIKA. HYDERABAD Dn

సంపుటము ౫ } ప్రమోదూతనామ సంవత్సర ఆశ్వీజ బ॥ ౧ బుధవారము 8—10—30 { సంచిక ౪౧

ఏజెంట్లు కావలయును

మా పత్రికకు చందాదారులను కూర్చుటకు దిగువ స్థలములలో ఏజెంట్లు కావలయును:—

౧. సికింద్రాబాదు, ౨. భువనగిరి, ౩. జనగామ, ౪. వరంగల్లు, ౫. మహబూబాబాదు ౬. ఖమ్మం, ౭. వికారాబాదు, ౮. మహబూబునగరు ౯. నిజామాబాదు, ౧౦. బెజవాడ. ౧౧ కరీంనగరము, ౧౨. నాందేడు, ౧౩. గుల్బర్గా, ౧౪. సూర్యాపేట, ౧౫. మిర్యాలగూడెం, ౧౬. దేవరకొండ, ౧౭. ఆసిఫాబాదు

వివరములకై దిగువవారికి వ్రాయుడు.

మేనేజరు
గోలకొండ పత్రిక
త్రూపుబజారు హైద్రాబాద్ దక్కన్.

ఖద్దరు ధారణము

ప్రతివ్యక్తి ఖద్దరు కట్టవలయును.

ప్రతి స్త్రీ నూలు తీయవలయును.

ఈ వ్యాసము ఆంధ్ర [illegible] దసరా సమావేశమునాడు శ్రీమతి [illegible] గారు చదివిరి:—

[illegible]

[illegible]

మనము [illegible] ప్రతిరూప్య [illegible] అణాలు [illegible] నేయువానికి [illegible] పోవుచున్నది. [illegible] కొంతమేరయునున్నారు గాని [illegible] దృష్టిం [illegible] విలువమ్ము [illegible] స్వదేశము [illegible] అణాలు [illegible] యంత్రముల [illegible] కనుక ఖద్దరునే ధరించుట మేలు.

ఈ సమయమున [illegible]

[illegible]

కలిగిన వారిగాక కొంచెము భాగ్యవంతులందరును [illegible] విదేశ వస్త్రములను దహించివైచి ఖద్దరు వస్త్రము [illegible] యుండవలెను. విదేశవస్త్ర [illegible] దిద్దు [illegible] యును.

[ప్రై. స]

విన్నారా?

ఇక్కడనే ఉన్నానుగా నా తలపాగ పారసీకోటు, ఉత్తరీయము తగిలించుకొని అని ఉపన్యసిస్తున్నారు గౌరవనీయులగు శ్రీనివాస శాస్త్రిగారు.

* * *

మహాత్ముడలిగినట్లయితే నా దాడీ చూడండి ఎలాగుంటుందో అని అడుగుతున్నారు మూంజే మహానుభావుడు.

* * *

ఆన [illegible] పోతున్నాను చూడండి నా [illegible] నగారా వాయిస్తున్నారు ఫజల్ హక్ గారు

* * *

రాజ్యాల్లో కల్లాఫీరున్నే అని మీసాలెక్కిస్తూ [illegible] పాటియాలా వీరుడు.

* * *

మీసాలు గొరిగించి గొరిగించి వేసుకొచ్చి మునలితనాన, యువకుని మోసి [illegible] వాల్నని గామాలి శంకరనాయరు [illegible] అక్కడికే అంటూడు [illegible] వద్దర.

* * *

[illegible] అని అనుకుంటున్నాడు రామచంద్రయ్య.

* * *

ఇంతమంది [illegible] నన్ను మూడండి [illegible] నా [illegible] అని పలుకుతున్నది మసీ [illegible]

* * *

అరెరే నన్ను విడిచారే, ఎల్లాగానెళ్ళను వెళ్ళటంలని అనుకుంటుండగానే ప్రభుత్వంవారు ఎన్నుకున్నారని చంకలు గుద్దుకుంటున్నాడు రేవ రామయ్య.

* * *

ఇంత అట్టహాసంతో జరుగుతున్న సభకు ఇండియా తేలకుండా నన్ను రమ్మంటున్నారు, పనిటూ చెయ్యటం అని ఆలోచనా సముద్రంలో మునిగి తేలుతూయున్నాడు గోపినాడు.

* * *

అంతా [illegible] వన్న [illegible] మార్వారి [illegible] ఒకాయన.

* * *

ఉసేన్యం

అధ్యక్షోపన్యాసము

ఆంధ్రసోదరీ సమాజ పక్షమున జరిగిన దసరా సమావేశమున అధ్యక్షురాలుగనున్న శ్రీమతి అక్కా బాబా ఖ్యాను ...గారి ప్రారంభోపన్యాసము నుండి దిగువ భాగములు వ్రాయబడినవి:—

ఈ ప్రాంతమున అనగా మన నిజాము రాష్ట్రమునందు స్త్రీల యభ్యుదయమునకై చేయబడు ప్రయత్నములు చాల తక్కువ. కొన్ని సంవత్సరములకు పూర్వము స్త్రీలకు విద్యయే అనవసరమను అభిప్రాయము విశేషముగా వ్యాపించియుండి నప్పటికిని యిప్పటి ప్రయత్నములు, ప్రభుత్వము వారి పక్షమునను ప్రజలపక్షమునను జరుగుచున్నవి. అయినను జనసామాన్యము నందు విద్యాభిరుచి అంకురించలేదు. పాఠశాలల సంఖ్య హెచ్చించుటకును తల్లులు తమ ఆడపిల్లలను బడులకు పంపించునట్లు చేయుటకును తీవ్రమైన కృషి జరుగవలెను. పూర్వకాలపు వీరమాతలను వీరపత్నులను మనమిట్టి పవిత్రమయిన నవరాత్రోత్సవము సందర్భమున స్మరించుచుండవలెను. ఇట్టి కార్యములు వ్యక్తి సంఘములవలన కావు సమాజముల వలననే జరుగవలెను. హైదరాబాదునందు ఆంధ్రసోదరీ సమాజము స్థాపింపబడిన కొంతకాలమునకు ... సోదరీ పత్రికలద్వారా తెలిసికొంటిని. ఇచ్చట ఆంధ్రసోదరీ సమాజము వారిచే సభలు మున్నగునవి జరుపబడుచుండెను. ఇచ్చటి సమాజమునకు తోడ్పడు వారు ... ఇచ్చట స్త్రీసమాజ స్థాపనకై ప్రోత్సహించిరి సమాజము స్థాపింపబడెను. కొంతకాలము వరకు సభలు జరిగినవి రామాయణాది మహాగ్రంథముల కాలక్షేపము జరుగుచువచ్చెను. కొని అచ్చట కొందఱిట్టి ప్రయత్నములకు విఘ్నములను కలిగించిరి. అందుచే ఆరంభకార్యములో నే అయ్యది అంతరించవలసివచ్చెను. ఇచ్చటి సమాజము ఎనిమిదేండ్లనుండి ... సంతసముగుచున్నది. ముందింక అభివృద్ధిజెంది జిల్లాలలోనుండు సోదరీమణుల విజ్ఞానమునకుగూడా ప్రయత్నములు చేయుట కవశ్యము మెదవుగాక యని కోరుచున్నాను.

నేను దసరాపండుగ భారతవర్షమునందంతటను నిది యాచరింపబడుచున్నది. హిందువులకిది చాలా ముఖ్యమయినది. వర్ణవిచక్షణ లేక అన్ని తెగలవారు దీని నాచరింపెదరు, దీనికే విజయదశమి యందురు. ... ... శస్త్రపూజ ... ప్రతివర్షము ఆయుధపూజనే చేయుచుండెడివారు. ఇయ్యది ... నిప్పటికిని జేయబడుచున్నది. నవరాత్రములు యింటింటను జరుగుచుండుట మన మెరింగినదియే పురుషులేగాక స్త్రీలుగూడా యీపండుగ సందర్భమున వైభవోపేతముగ నొనర్చుచున్నారు.

భారతఖండంబున వీరనారీమణులెందరో యుద్భవించిరి. వీరి మాతలకిది పుట్టినిల్లు ధర్మరక్షణమునకును ... ... వీరమాతలను పత్నులను యుద్ధమునకంపి జయమును బడయుటకును— లేదా వీరస్వర్గమును జేరగోరుటకును ప్రోత్సహించుట కెప్పుడు వెనుదీయలేదు సమయము వచ్చినప్పుడు స్వయముగా చేతకత్తిబూని శత్రుసంహారము నొనర్చి దేశమున పురుషులతో బాటు సమానముగా వహించి తిరుగుటకు నిదర్శనములు కలవు.

భారతదేశపు పూర్వపు ఔన్నత్యము

సీ॥ ఆంగ్లేయజనులు విద్యాగంధమొక్కింత
దెలియక, మొరటులై తిరుగునపుడె
పోర్చుగల్ ఫ్రాన్సుసంపూర్ణ మూఢతనుండి
యంధకారమున నల్లాడునపుడె
... భూమిపై నాగరి
కము నిండి ధాత్రిపై గలుగున ...
... ...
... ...
గీ॥ ... ...
... ...

... ...
... ప్రవిజ్ఞాన మలరించె జగముకంటు

ప్రాచీన వైభవములతో బాటు మనదేశము వీరమాతలను వీరపత్నులను గూడా గోల్పోయినది సక్రమమగు యత్నములు ... ... తొల్లింటి వైభవమును మనము బడయజాలము.

శమీశమయతే పాపం
శమీ శత్రువినాశినీ
అర్జునస్యధనుర్ధారీ
రామస్య ప్రియదర్శనం

అను శ్లోకమును పఠించుచునే మనవారందఱు పఠించుచున్నారు. శమీవృక్షమును పూజించుటయు పురబాహ్యప్రదేశమున సాయంసమయమునందు విహరించుటయు నేటికిని జరుగుచున్నది పై శ్లోకము త్రేతాయుగ ద్వాపరయుగముల నాటి ... స్మరణను తెచ్చుచున్నది ... ... స్త్రీలను చెరపెట్టి బాధించునట్టి రాక్షసుడగు రావణుని వధించి విజయలక్ష్మిని బడసెను. అజ్ఞాతవాసావంతరము కౌరవులచే నపహరింపబడుచుండిన గోగణమును మరల్చుటకై మహాపరాక్రమోపేతుండగు అర్జునుడు యుద్ధమునకై ఉత్తరుని సహితము యుద్ధమునకు వెడలి అరణ్యవాసమునను ... శమీవృక్షముపైన దాచిపెట్టబడిన ఆయుధములను స్వీకరించి శత్రుగోగ్రహణమునందు విజయమును బడసెను. ఈ రెండు సందర్భములను పురస్కరించుకొనుటంబట్టి విజయదశమి యని దీనికి పేరుగలిగెను. ద్వాపరాగోత్సవముగూడా జరుపబడుటకు మరియొక కారణము పురాణ కథలందుగలదు. మహిషాసురుడను రాక్షసుని బాధకు తాళలేక దేవతలందరు కాళికాదేవిని వివిధముగ స్తుతించిరి.

౧. శ్రీ వనితావిభుండు సరసీరుహ
గర్భుడు శంకరుండు నే
దేవి ప్రభావమున్నలను తేజము
నిట్లని చెప్పనేరరో
దేవి సమస్తదానవుల ద్రె
... లోకము చెల్లచెప్పడు
... ...
... ధురీణచిత్తయై

౨. భూరిసముద్య దిందురుచి బొల్చు
పటు భ్రుకుటీ కరాళయై
దారుణ కోపతీవ్రమగు
... ...
... దానవుండు శిరస్సా
... ...
వీరికి ప్రాణముల్నిలుచునే
... ...

౩. సుజనులయందు లక్ష్మియయి
నారిజనంబులయందు బుద్ధియై
కుజనుల యందు దలక్ష్మియయి
గోత్ర పవిత్రులయందు లజ్జయై
ద్విజవరులందు శాంతమయి
విస్ఫురణంబెలువొందుదేవికే
... ...
... ...

౪. మహరక్షో ప్రముదేవి ... ...
... ...
... ...
... ...
... ...
... ...
... ...
... ...

... ... రాక్షసునితో ... ... సంహరించెను, యుద్ధదినములు ... ...

యుద్ధభూమిని శ్రీ నాథుడిట్లెంచి వి
వర్ణించినాడు

... ...
... ...
... ...
... ...
... ...
... ...
... ...
ధర్మసంరక్షణార్థం ...
... ...
... ...
... ...
... ...

... ... దర్భమును జ్ఞాపకము చేయును మనోహరమైన కార్యక్రమమునారంభించుటయందు ... ... గలదు

E. H. The Nizam.s State Railway

మహాఘనత వహించిన నిజాం రెల్వే

దీపావళి సెలవుల తగ్గింపు రిటర్ను టికెట్లు

౧౯౩౦ అక్టోబరునెల ౧౦ వ తేది బుధవారమునుండి అక్టోబరు ౨౨ వరకు, రెండు దినములుచేరి, దిగువ తెల్పబడిన రిటర్ను టికెట్లు తగ్గింపుధరలకు ఇవ్వబడును:—

మొదటి రెండవ తరగతులు ౧౦౦ మైళ్ళపైన
1 ఒకకిరాయి ఎంతదూరమైనను
మూడవతరగతి ,, $1\frac{1}{2}$ కిరాయి

ఈ రిటర్ను టికెట్లు ప్రయాణముచేసి వచ్చుటకుగాను ౧౯౩౦ నవంబరు ౧ తేది శనివారము మధ్యరాత్రివరకు పనికివచ్చును.

ఇంకను వివరములకును, ఇతర రైల్వేలయందు నిచ్చు తగ్గుధరలకును, స్టేషను మాస్టరులకే కాని దిగువవారికేకాని వ్రాయుడు.

చీఫ్ కమర్షియల్ మేనేజరు ఆఫీసు	(అనుమతిచే) ఇ. ఎ. బర్ను
సికింద్రాబాదు ౧౯౩౦ సెప్టంబరు ... తేది	చీఫ్ కమర్షియల్ మేనేజరు.

కావలయును.

ఇంగ్లీషు, ఉరుదూ, బాగుగా తెలిసిన గుమస్తాయును, కాంపౌండరును (పురుషుడుగాని, స్త్రీగాని) కావలయును. ౩౦ రూపాయలు మొదలు ... వరకు వారియొక్క అర్హతలనుబట్టి వేతన మివ్వబడును. దరఖాస్తుదార్లు వారియొక్క సాక్ష్యాలు మరియు ఇతర యోగ్యతా పత్రములతో దరఖాస్తులను, కావలసిన వేతనములను దిగువ చిరునామాకు పంపుకోవలెను.

... ...

భారతదేశము, అధినివేశ ప్రతిపత్తి ఆవశ్యకత

అధినివేశ ప్రతిపత్తియే మేలైన పరిష్కారము

రౌండుటేబిల్ సభాసమావేశమున ౧౯౩౦ వాగ్దానముగూర్చియే మొదట చర్చింపబడవలయును. దీని యుద్దేశము భారతదేశమునకు అధినివేశ ప్రతిపత్తి నొసంగుటయే.

పరిపాలనా సమర్థతనుబట్టియు, చరిత్రధర్మములంబట్టియు, భారతీయులకు అధినివేశస్వాతంత్ర్యము పొందుటకు సహాయమైన హక్కుగలదు. సత్పరిపాలనము స్వపరిపాలనమునకు బదులుకాజాలదు.

ప్రధాన న్యాయమూర్తులగునవాబుమిర్జాయార్ జంగ్ బహాదరు "భారతదేశము, లండను మహాసభ" అను శీర్షిక క్రింద నొక పుస్తకము వ్రాసియున్నారు. అందువారు భారతదేశమునకుగల అధినివేశ ప్రతిపత్తి అవశ్యకత నిరూపించియున్నారు. దాని నుండి ముఖ్యభాగములు ముద్రితములు:—

భారతదేశమున అధినివేశ ప్రతిపత్తిగూర్చి సమస్య ౧౯౨౯ సంవత్సరమున ఇంగ్లండు చేసిన వాగ్దానముపైననే బయలుదేరినది. రీడింగ్ సైమన్ బోలు ప్రముఖులు ఆ వాగ్దానోద్దేశమది కాదని చెప్పుచున్నారు. దాని యుద్దేశము అధినివేశ ప్రతిపత్తి నొసంగుటయేయని భారతదేశము వాదించుచున్నది. కాన రౌండుటేబిల్ సభయందు చర్చకువచ్చు విషయములలో నిది ప్రథమ విషయముగ నుండవచ్చును. దీనిచే ఇతర కార్యక్రమము సులభమగును. బ్రిటిషువారీ వాగ్దానమునుగాక వేరొక విషయము తొందర పడి మొదట కార్యక్రమములో నుంచినచో కొందఱు భారతీయ ప్రతినిధులు నిరాశజెంది సభ నుండి వెడలుదురు. కొందఱు భారత దేశము యొక్క ఆర్తతను గమనించి చివరకు పోరాడుచుండెదరు. నేను ఈఅభిప్రాయము గలవారినే ప్రశంసించెదను. ఏలయన భారత దేశ సమస్య న్యాయసమ్మతమైనది. న్యాయమునకే జయము కలుగును.

అధినివేశ ప్రతిపత్తి యననేమి?

అధినివేశ ప్రతిపత్తియందు దిగువ హక్కులుండవలయును:—

(౧) భారత దేశముయొక్క ఆంతరంగిక వ్యవహారము లన్నియు పార్లమెంటు సంబంధము లేకుండ నిర్వహించుటకును, అధికారము నుండవలయును.

(౨) సైన్యముపై సంపూర్ణాధికారము.

(౩) ముందు బ్రిటిషువారితో సంబంధ ముంచుకొనుట భారతీయుల అభిప్రాయముపైన యుండును కాని బ్రిటిషువారి నిర్బంధముపై గాదు.

దీనికితోడు దిగువధర్మములుగూడ గలవు.

(౧) సామ్రాజ్య ప్రభుత్వమునకు విరుద్ధముగ ఏదేని ఇతరప్రభుత్వముతో ఒడంబడికలు చేయరాదు. అధినివేశ రాజ్య మంగీకరించనిది ఏయొడంబడికయైనను ఆ రాష్ట్రమునకువర్తించదు.

(౨) అర్థికాభివృద్ధికై సామ్రాజ్యమునందలి ఇతర రాష్ట్రములతో మైత్రితో నుండుట. ఒకదేశమునకు నష్టము కలిగించకుండ సుంకములు విధింపవలయును

(౩) ఏదేని ప్రభుత్వము వలన యుద్ధభయమున్నచో అధినివేశములు సామ్రాజ్యమునకు సంపూర్ణ సహాయము చేయవలయును.

(౪) బ్రిటిషు సామ్రాజ్యముతో సంబంధ ముంచుకొని స్వాతంత్ర్య మనుభవించుట.

అధినివేశ ప్రతిపత్తి కోరుట మన రాజ్యాంగ విధానము మార్చుటకు మన కధికారముండవలయునని యనుటయే. మనకీ అధికార మున్నచో అధినివేశ ప్రతిపత్తి యున్నదనిన మాటయే.

భారతదేశమునకు అధినివేశ ప్రతి పత్తి కోరుటకు స్వాభావికమైన హక్కుగలదు. ఇది భారతీయులకుగల పరిపాలనా దక్షతపైనను, చరిత్రాదర్శములపైనను, ఆధారపడియున్నది. భారతీయులకు పరిపాలనాశక్తి కలదనుటకు చరిత్రయందెన్నియో నిదర్శనములు గలవు. సైమన్ కమిష్నరులుగూడ తమ నివేదికయందు రాష్ట్రీయమంత్రులెట్టి సమర్థతతో తమ భారమును నిర్వహించిరో వివరించియున్నారు. కనుక సైన్యముతో సహా అన్ని శాఖల వ్యవహారములు నిర్వహించుటకు భారతీయులకు సహజమైన హక్కుగలదు,

అధినివేశ ప్రతిపత్తి నిరాకరించుటకు వీలులేదు

భారతీయులు ఆంగ్లేయులవలె సమర్థతతో రాజ్యభారము నిర్వహించలేరనియే యనుకొనినను అధినివేశ ప్రతి పత్తి యొసంగక పోవుటకిది కారణము కావచ్చునా? ఏజాతియైనను, ఆత్మగౌరవము స్వాతంత్ర్యము, బాధ్యత, లేనిది వృద్ధిజెందజాలదు. ఇట్టి అవకాశములేనిది భారతజాతి అభివృద్ధి జెందజాలదు- కనుక దీనికై కనీసము అధినివేశ ప్రతిపత్తి యవసరము. పూర్తిగా భారతీయులకే న ఇప్పటి విద్యాధికులలో ఆత్మగౌరవమే తగ్గిపోయినది. రాజకీయ వాతావరణమే ఇట్టి అభిప్రాయములు కలిగించుటకు కారణమగుచున్నది. మనకిపుడు ఎట్టిబలమునులేదు. శాసనసభలయందు తీర్మానములుచేయు అధికారము గలదు. కాని జాతి సంబంధించిన విషయములపై ప్రభుత్వమువారి విధానము మార్చుట కధికారము లేదు. బాధ్యతగూర్చి విచారించిన ఇదేవిధముగ గలదు. సైమన్ కమిష్నరులు అధినివేశ ప్రతిపత్తి దశకు భారతదేశమును క్రమముగ గొంపోయెదమని వ్రాసియున్నారు. దీనివలనవారియుద్దేశమేమియో ఏల ప్రకటించరాదు? ఇటులజేసియుండిన ఇంత విమర్శన బయలుదేరకుండెడిదియే. సత్పరిపాలనము స్వపరిపాలనము బదులుకాజాలదు(Good Goverment to no sufsti tute for self Government] మహాయుద్ధ సమయమున ఒక ఆంగ్లేయ పత్రికాధిపతి ఇట్లువ్రాసెను:—

జర్మనువారు ఇంగ్లండును వశపరచుకొనినచో ఇంగ్లీషువారిలో బాగుగ న్యాయ విచక్షణ చేయగలరు కాని ఇంగ్లండు ఎన్నటికిని జర్మనీక్రింద నుండుట కొప్పుకొనదు

[సశేషము]

గ్రామసమాచారములు

నల్లగొండ

విద్యార్థులు సభలు చేయకూడదు
(స్వకీయ విలేఖరి)

అక్టోబరు ౫:— శుక్రవారమునాటి రాత్రి [illegible] యుండుటవలన ఈ సంవత్సరము ఎన్నాకాలములో నిదియె గొప్పవర్షమని చెప్పవచ్చును,

దసరాయుత్సవము

గురువారమునాడు వైశ్యులు వివిధ జాతులవారు వాద్యములతో శమీపూజకు దకేసరి రామగిరి దేవాలయమునందు దేవతారాధనము చేసుకొని తమ గృహములకు మరలివచ్చిరి,

మహాత్ముని జన్మదినోత్సవము

శుక్రవారమునాడు విద్యార్థి సంఘశాలయందు ఏ బి వర్పారెడ్డిగారి స్వయంత క్రింద సభసమావేశ పరచిరి మున్సిపాలిటి ప్రెసిడెంటు సర్కిల్ ఇన్స్పెక్టరు సా॥ జవానులతో సభ నలంకరించియుండిరి అర్ [illegible] యణారెడ్డి కె రాములు తన్నిరు వెంకట్రామయ్యగార్లు మహాత్ముని జీవితము గూర్చియు ఖద్దరు ధారణమునుగూర్చియు యుపన్యసించిరి.

సభానిషేధము

విద్యార్థి సంఘమువారు పై సభసమావేశ పరచుటకై అనుమతి కోరుచు స్కూల్ తాలూక్దారు సా॥ వద్ద దరఖాస్తు పెట్టుకొనిరి. వారు యోజనాపిని వదలి మాముకొలెజినుండు మరల దరఖాస్తు నివ్వగ విద్యార్థులకు సభలతో నవసరములేదనియు కేవలము విద్యనభ్యసించవలయుననియు యీరాష్ట్రములో బ్రిటిషుఇండియాలోవలె సభలు చేయకూడదనియు సంఘమువారికి హితబోధ చేసిరి ఆయినను విద్యార్థులు సభజరిపిరని తెలిసి,

అధికారుల మార్పులు

నల్లగొండ తహసీలుదారు సా॥ [illegible] కు మార్చబడిరి వారిస్థానమునకు కొత్తవారింకను రాలేదు ఇప్పుడున్న నాయిబు తాలూక్దారు సా॥ కూడ మార్చబడుదురని వదంతి కలదు.

జటప్రోలు సంస్థానము

[స్వకీయ విలేఖరి]

అక్టోబరు ౫:— ఇచట సంస్థానపక్షమున యథారీతి నవరాత్రములు జయప్రదముగ జరిగినవి కుమారరాజసురభి వేంకట జగన్నాథరావుగారి వివాహమహోత్సవ మీసంవత్సరమే జరుగుచుండుటచే ఈ నవరాత్రములు పూర్వముకన్న వైభవముగ జరుపబడినవి సరస్వతీపూజయు ఆయుధపూజయు యథావిధిగ జరిగినవి కుమారస్వామిరాజావారు [illegible] సాయంత్రము యూరేగిరి ఇదేవిధముగ విజయదశమినాడు శమీపూజకు వెడలిరి ఆనాడు జనసమ్మర్దన మధికముగ నుండెను రాత్రి ౭ గంటలకు దర్బారు జరిగెను

అక్టోబరు ౬వ తేదిన శ్రీమదనవేశ్వరస్వామివారి రథోత్సవము జరిగినది. ఈ యుత్సవమునందు శ్రీకుమార రాజాగారుకూడ పాల్గొని తమ భక్తిని వెల్లడించిరి,

నిజామాబాదు

[స్వకీయ విలేఖరి]

అక్టోబరు ౯:— అక్టోబరు ౨వ తేదిన వర్షము కురిసి తటాకములకు నీరువచ్చినది. ఒకపంట తెగిపోయినది ఇక ముందు పంటలు బాగుగ ఫలించగలవని ప్రజలు నమ్ముచున్నారు కలరా తగ్గినది.

విజయదశమి

ఈసంవత్సరము దసరాపండుగ ఎప్పటివలె తీవహింసజరుగలేదు ఇదియెంతయు సంతోషదాయకము,

దొంగతనము

అక్టోబరు ౨వ తేది రాత్రి ఒక కురుమస్త్రీయింటిలో దొంగలు ప్రవేశించిరి. వీరికి ఆస్త్రీని మానభంగపరచవలయుననియు సొమ్ము అపహరించవలయుననియు ఉద్దేశముండెను ఆ స్త్రీకిగల పిల్లను లేవనెత్తి బయటకు పెట్టిరి. కాని పిల్లఏడ్చుటచే తల్లి మేల్కొంచెను చుట్టుపట్లవారుకూడ లేచివచ్చిరి అందుచే దొంగలు పలాయనమైరి కాని వారు ఇది జరిగిన మూడవరోజే పట్టుబడిరి పోలీసువిచారణ జరుగుచున్నది,

గోలకొండపత్రిక
ప్రమాదూతనామ సం॥ ఆశ్వీజ బ॥ ౧,
బుధవారము

ఉస్మానియా విశ్వవిద్యాలయ నివేదిక

పై విశ్వవిద్యాలయ నివేదిక ౧౯౨౭ సనలలో వెడలవలసినది యిప్పుడు బయలుదేరినది. అనగా మూడు సంవత్సరములు వెనుకబడియున్నది. అన్ని నివేదికలతో బాటుగ నిదియు మొగలాయి నివేదికగానేయున్నది. ఇంక దీనిలోపల విషయము ను జూతము.

ఈ యుస్మానియా విశ్వవిద్యాలయమును గురించి డా॥ అబ్దుల్లకున్ గారు విదేశములకు వెళ్లినప్పుడచ్చటి పత్రికలలో దీని వర్ణనను వ్రాయించెనట. పై డాక్టరు ఆక్సుఫర్డులో నొకయపూర్వవ్యాసమును జదువుటకై మన ప్రభుత్వఖర్చుతో పంపబడియుండిరి. అచ్చట వారు తమవ్యాసమును జదువుటయే గాక విశ్వవిద్యాలయ పక్షమున అచ్చైన గ్రంథముల ప్రతులు «ఇస్లామియా షోబా» («మహమ్మదీయ విజ్ఞాన») సంబంధమైనవని బహుమతిగా నొసగిరట.

మన విశ్వవిద్యాలయము క్రింద యీ క్రింది కళాశాలలు చేరియున్నవి.

౧. ఉస్మానియా కాలేజి
౨. మెడికల్ ,,
౩. జనానా ,,
౪. సిటీఇంటర్మీడియేటు ,,
౫. ఔరంగాబాదు ,, ,,
౬. వరంగల్ ,, ,,

ఇందు ఉస్మానియా కాలేజిలో నీనివేదికా సంవత్సరములో ౭౧౦ విద్యార్థులు చేరిరి. అందు ౧౫౯ గురు సంవత్సరాంతములో విడిచిపెట్టిరి. వీరికి విద్యచెప్పువారు ౫౭ గురు ప్రొఫెసర్లున్నారు. వీరి వివరము లీక్రిందివిధముగానున్నవి:—

భాష	పండితులు.
కన్నడము	౧ ,,
తెనుగు	౧ ,,
మహారాష్ట్రి	౧ ,,
సంస్కృతము	౨ ,,
హిందూవేదాంతము	౧ ,,
చరిత్ర	౧ ,,
లెక్కలు	౧ ,,
ఇంగ్లీషు	౧ ,,
మొత్తము	౯

ఇందులో ౬ గురు పండితులు హిందువులు తప్పఇతరులుండుటకు వీలులేక పోయినది. వలయున ఆయా «ముల్కీజబానలు» బోధించుటకు నాని సంబంధముగు హిందువులే కావలసివచ్చును. ఇంక తక్కిన ముగ్గురు పండితుల కీపదవులు లభించినందులకు వారి పూర్వజన్మ సుకృత విశేషమని యెంచవలసినదే. అదృష్టవంతులు! కావున యిట్టి పదవులు లభించినవి. తక్కిన పదవులన్నియు మా ముసల్మాను సోదరులకే! ఈ కళాశాలలో ౨౩౭౧౧ గ్రంథములు కలవని వినుటకు మాకు చాల సంతోషమైనది. విశ్వవిద్యాలయ పక్షమున నాలుగు హాస్టలులు నడుపబడుచున్నవి. అందు మూడు ముసల్మానులవి. ఒకటి హిందువులది. ముసల్మానులు ౧౦౭ గురును హిందువులు ౨౫ గురు నున్నారు.

కళాశాలలో పండితులలో కొందరు గ్రంథరచన కూడ చేసినారట. ఆరచన యేమనగా సాధారణముగా నొక యింగ్లీషు గ్రంథమును తీసికొనిదానిని తిన్నగా తమకువచ్చినట్టి ఉరుదూలో తర్జుమాచేయుట. ఇతర కళాశాలలో స్వతంత్ర గ్రంథములు వ్రాసినను వానిపై విమర్శనలు బయలుదేరుచుండును. మరియు నా గ్రంథకర్తలకు పట్టుమని గ్రంథమునకు ఒక వేయి రూప్యములు ఇచ్చిన దాతలైన దొరకరు. కాని మన ప్రొఫెసర్ల యదృష్టమేమో వారి తర్జుమా గ్రంథములను పొగడువారున్నారు. పైకి వేనవేలు ఇచ్చువారున్నారు. ముద్దుగా అచ్చువేయువారున్నారు. కావుననే ౧౦ ఏండ్లనుండి తర్జుమాశాఖవారు ౨౦ లక్షలు ఖర్చుపెట్టి ౨౦౦ తర్జుమా పుస్తకములను అచ్చువేసియున్నారు.

ఇక మెడికల్ కాలేజికి వత్తము. అందు ౨౫ గురువిద్యార్థులు మొదటిరెండుతరగతులలో నుండిరి అవియిప్పుడు తీసివేసినారట. ఉర్దూతో పాటు ఇంగ్లీషులో కూడ నిందు విద్యచెప్పుదురట. అంతె ఏమో! ఇంతకన్న యెక్కువ మనకు తెలియలేదు.

ఇంక జనానా కాలేజి చూతము. అందలి విద్యార్థినుల సంఖ్య పూర్తిగా చూపించబడినది.

ఎఫ్. ఏ.	౧ వ	సంవత్సరము	౩ గురు
,,	౨	,,	౩ ,,
బి. ఏ.	౧	,,	౧ ,,
,,	౨	,,	౩ మంది
		మొత్తము	౧౦ ,,

వీరికి చదువుచెప్పువారు ౧౫ గురు ఉన్నారో లేక కొంచెము తక్కువగానే యున్నారో నివేదికలో మనకు తెలుపదలచుకొనలేదు.

కాని యీ పదుగురికై యీనివేదికా కాలము యందు రు ౧౦౧౪౨ ఖర్చుపెట్టినారట. అనగా ప్రతిబాలికపై ౧౦౧౪ రూపాయిలు ఖర్చుపెట్టినారని యర్థము.

ఇంక సిటీ ఇంటర్మీడియేట్ కాలేజి సంగతి:—

పూర్వము సంవత్సరములో ౪౯ గురువిద్యార్థులుండగా నీ నివేదికా కాలమున ౭౮ గురు నైరి.

ఔరంగాబాదు ఇంటర్ కాలేజిలో ౪౪ గురున్నారట. ఒరంగల్ కాలేజిలో ౫౯ గురున్నారు. కాని యీరెండుకాలేజులపై ఖర్చు గమనింపదగినది.

ఔరంగాబాదు కాలేజికి ౪౫౧౨౧ రు.
ఒరంగల్లు ,, ౫౦౬౨ రు.

మొత్తముపై ఈ నివేదికా కాలములో ఉస్మానియా విశ్వవిద్యాలయముపై ౧౧ లక్షల ౧౪ వేల ౭౮౫ రూపాయిలు ఖర్చుచేసినారు. అనగా పూర్వము సంవత్సరముకన్న ౨ లక్షల ౩౦ వేల రూపాయిలు హెచ్చుగా ఖర్చుపెట్టినారు. అనగా ప్రతివిద్యార్థిపై ౧౨౮౦ రూపాయిలకు పైగా ఖర్చుపెట్టుచున్నారు.

ఇది అనవసర వ్యయముగానే యున్నది. ఇట్లు పై తరగతులకై వ్యయముచేయుటచే క్రింది తరగతుల వారిని విచారించువారు లేకుండిరి. ప్రైమరీ తరగతుల విద్యార్థులపై మేమెరిగిన మట్టుకు ౧౦ రూపాయిలలోగా ఖర్చుచేయుచున్నారు. అనగా నొక కాలేజి విద్యార్థులపై ఖర్చు అగు ద్రవ్యముచే ౧౨౫ మంది ప్రైమరీ బాలురను చదివించవచ్చును. పోనీ యింత యుదారముగా ఖర్చుచేసి తయారుచేసిన ఉస్మానియా «ఫోర్డుకారుల» కు ౨౦ రూపాయిల ఉద్యోగములు దొరకుటకష్టమైపోయినది. మరియు నిట్టిసరకువచ్చుటచేతనే యింకను తర్జుమాలపైననే యాధారపడవలసి వచ్చును. కావుననే ప్రజాపక్ష మహాసభవారు స్వరాష్ట్ర విద్యాపద్ధతులను విమర్శించుటకై యొక్క కమీషనును నేర్పాటు చేయవలెనని యాందోళనము చేయుచున్నారు.

౧౩౩౨ ఫ॥ సహకారశాఖా నివేదిక

మన సహకార శాఖయొక్క ౧౩౩౨ ఫ. నివేదిక ప్రకటింపబడినది. నివేదికా కాలమున మౌల్వీ అబ్దుల్ బాసిత్ ఖాన్ సా॥ శాఖాధ్యక్షులుగ నుండిరి. వీరు ౪౭ దివసములు పర్యటనము సల్పిరి. ఈ సంవత్సరములో ఉపాధ్యక్షులు ౭గురును, మదద్గారులు ౬గురును, ఇన్స్పెక్టరులు ౨౨గురును, సబ్ ఇన్స్పెక్టరులు ౬౫ గురును, గౌరవాధికారులు ౫ గురు, ఉండిరి. ౧౩౩౨ ఫ. లో ఈ శాఖకు రు ౬౯౫౭౦ లు వ్యయమయ్యెను.

నివేదికాకాలమున సహకారోద్యమమునం దభివృద్ధి కాకు లేదని నివేదికయందే సూచింపబడినది. ౪౪ క్రొత్త సంఘముల రిజిష్టర్డు చేయబడినను ఇంతవరకున్న ౨౨ సంఘములు రద్దు చేయబడినవి. క్రొత్త సంఘములలో ౫ కేంద్ర బ్యాంకులును, ౧౭ వ్యవసాయ సంఘములును, రెసిడెన్సి యిలాకాకొరకు ఒక సెంట్రల్ యూనియన్ గలవు. మొత్తముపైన నివేదికా కాలమున ౨౫ కేంద్ర బ్యాంకులు ౪౪౪౭ సభ్యులును, రు ౭౬౯౫౨౮౯ మూలధనముతోను, ౧౬౫౦ వ్యవసాయకుల సంఘములు రు ౭౬౫౨౩౯ మూలధనముతోను, ౩౭౬ వ్యవసాయేతర సంఘములు రు ౨౧౯౬౨౭ మూలధనముతోను, ఉండెను. ఈకాలమున సభ్యుల సంఖ్యయు, మూలధనమును, హెచ్చినది. గ్రామ సంఘములలో అప్పులుకూడ కొంతమట్టుకు వసూలైనవి.

నివేదికా కాలమున రాష్ట్రీయ బ్యాంకు (Dominion Bank) నందు ౯౬౦ సభ్యులుండిరి. వీరిలో ౭౩౧ గురు సంఘముల తరపువారు. ఈ బ్యాంకు చెల్లామణీ మూలధనము రు ౩౧౯౯౫౦౩ లు. స్వంత మూలధనము (Owned-capital) రు ౬౫౨౨౧ లు. రిజర్వు ఫండులో రు ౧౪౯౧౦౧ లు యుండెను. రు ౧౭౫౧౫౨౭ లు విలువ మొత్తములుగ స్వీకరింపబడినవి. ఈ బ్యాంకు కేంద్ర బ్యాంకులకు రు ౩౨౦౧౭ లును, నేరుగ సంబంధమున్న గ్రామ సంఘములకు ౧౧౯౯౧ లును, అప్పుగ నిచ్చెను. దీనివలన ఈ బ్యాంకు బాగుగ పని నిర్వహించినట్లు విదితమగుచున్నది.

గ్రామ సంఘముల సౌకర్యార్థము జిల్లా కేంద్ర బ్యాంకుల [illegible] స్థలము యందు నెలకొల్పుటకు ప్రయత్నించబడుచున్నది

ఇది జరిగినప్పటి [illegible] గ్రామ సంఘములకు లభ్య మాయెను.

గ్రామ సంఘములలో సభ్యులకు రు ౪౫౬౬౧౦ లు అప్పుగ నివ్వబడెను. దీనిలో దాదాపు లక్ష న్నర ద్రవ్యము పశువులకొరకును, ఒకలక్ష పాత అప్పులు తీర్చుటకును, మిగత మొత్తము ఇతరావసరములకును గైకొనబడినవి. అయినను నివేదిక యందు వ్యవసాయకులకు సకాలమునకు అప్పునివ్వలేదనియు, ఇందువలన లేదుపరికొందఱు నిరాకరించిరనియు, సూచింపబడినది. గ్రామ పరపతిసంఘములు రైతుల కవసరము దీర్చునవిగా నుండవలయును. ముఖ్యముగ నీసంఘములు చురుకుగ పని చేయవలసియుండును. కాలము మించిపోయిన రైతులకు వారు కోరిన ధనముతో అవసరముండదు. కనుక కేంద్రబ్యాంకులు, సహకారశాఖా ఇన్స్పెక్టరులును ఈవిషయమున శ్రద్ధవహించి తమ విధ్యుక్త ధర్మము చక్కగ నెరవేర్పవలయును. లేనిచో సహకారోద్యమము యొక్క యుద్దేశ్యము పూర్తి కాజాలదు.

నివేదికాకాలమున హైదరాబాదునందున్న కేంద్ర సహకారసంఘమున ౪౯౪ గురు సభ్యులుండిరి. వీరిలో ౪౧౩ రాష్ట్రమునందలి వివిధ సంఘముల ప్రతినిధులే, అయినను కేంద్రబ్యాంకులు మాత్రమింతవరకు సభ్యులుగ చేరలేదు. ఈ సంఘము చందాలమూలమున రు ౨౨౬౫ లు సమకూర్చెను. ప్రభుత్వమువారు రు ౧౧౭౧౭ ల సహాయమునొసగిరి. మొత్తము వ్యయము రు ౧౨ శతంలు. దీనిలో రు ౩౩౫౭ నాలుగు భాషలలో త్రైమాసపత్రిక ప్రకటించుటకును, రు ౯౧౨౬ బోధనాతరగతికిని వెచ్చింపబడెను. నివేదికా కాలమున నప్రథమమున బోధనాతరగతి నెలకొల్పబడెను. దీనికై పంజాబురాష్ట్ర సహకార విద్యాశాఖ ఇన్స్పెక్టరులగు కర్తారుసింగు గారి సహాయము గైకొనబడినది. పరీక్షయందు జయమొందిన ౬ గురు శాఖోద్యోగులకును, ౧౦ మంది అభ్యర్థులకును, పట్టము (Diplomas) లొసగబడినవి. ఈ యూనివర్సిటీ హాలు "సహకారుల దివసము"(cooperators Day) నవాబు సర్ హైదరు నవాజ్ జంగ్ బహాదురు యాధిపత్యమున జరుపబడినది. సంఘపక్షమున నొక ప్రచారకుడు జిల్లాలపై పంపబడెను. ఈ ప్రచారము కొంత కాలముమాత్రమే జరిగినది.

మొత్తముపైన సన్ ౧౩౩౭ ఫ.లో సహకారు శాఖయందు జరుగవలసినంత అభివృద్ధికానులేదు దీనిని అధికారులే ఒప్పుకొనుచున్నారు కాన విమర్శించుట నవసరము.

సింగరేణి

(ఒక విలేఖరి)

అక్టోబరు 3;— ఇచట నెలరోజులనుండి వర్షము లేకయుండెను కాని రెండుమూడు రోజులనుండి కొద్దిగావర్షము కురియుచున్నది.

హిందూవర్తక గ్రంథాలయము

పై గ్రంథాలయములో గ్రంథపఠన పత్రికా విమర్శనగాక హరికథలు భజనలు వగయిరాలు జరుగకూడదని వానికొరకు కొందఱు సెలవిచ్చినందున గ్రంథాలయము మూయబడియున్నది.

విజయదశమి మహోత్సవము

ఈ గ్రామమున ప్రతిసంవత్సర విజయదశమినాడు [illegible] అయినను భజనను చేరములేనందున యూరేగింపుతో [illegible] కృతికు వీరోసట వారిక వ్యాప్యమునకొరకు మిస్సటికో జులమూరు యూరేగింపు జరిగెను.

స్థానిక వార్తలు

ఈడిగవాండ్లు

ప్రతివీధిలో కల్లుదుకాణములకు కంపౌడు నిర్మింపబడుచున్నది. ఇది వచ్చే సంవత్సరారంభమునుండి అమలులోనికి తేబడినది. కంపౌండు వెలుపల కల్లువిక్రయించరాదు వెలుపలికి గొనిపోవువారికికూడ విక్రయించరాదు. ఈ యాజ్ఞను రద్దుచేయవలయునని కోరుచు శనివారమునాడు రెండువేల ఈడిగవాండ్లు కొత్వాలుగారి బంగ్లాకు వచ్చిరి. కాని వారు దరఖాస్తును నిరాకరించిరి. ప్రభుత్వమువారు విధానమును మత్తుపదార్థముల నిషేధనమువఱకు అమలునకు దెచ్చియున్నారు.

అల్లరి

శనివారము రాత్రి వరానువాడీలో దాదాపు ౫౦ మంది పట్టుపనిచేయువారు తప్పత్రాగి అల్లరిచేయుచుండ పోలీసువారు వచ్చి కొందరిని అరెస్టుచేసిరి.

సహాయము

విల్లాపురమందలి బోర్స్టల్ స్కూలుకు ప్రతినెల రు ౫౦ లనొసంగుటకు ప్రభువుగారాజ్ఞాపించిరి.

సైకిలుపై ప్రపంచయాత్ర

ఆఫ్రికానివాసులగు ఇరువురు ముసల్మాను యువకులు సైకిలుపై ప్రపంచయాత్రచేయ బయలుదేరి ౧౨౦౦ మైళ్ళు యాత్రి సలిపిశుక్రవారము నగరమునకు వచ్చి నిన్నపూనాకు బయలుదేరిరి.

రౌండు టేబిల్ సభాప్రతినిధులు

నవాబు సర్ హైదరునవాజ్ జంగు బహాదురు, సర్ రిచర్డు ష్నవిక్స్ ట్రెంచ్ గారు, నవాబు మయిహిదీయార్జంగ్ బహద్దరు, నవాబు సర అమీన్ జంగ్ బహాదరు అక్టోబరు ౪ వ తేది సాయంత్రము అందరు నగరము సురక్షితముగ చేరిరి.

సికింద్రాబాదును రాజకీయ

ఖైదీలు గొనిరాబడుట

బ్రిటిషుఇండియాలో రాజకీయ విషయములందు పాల్గొని ప్రభుత్వముచే నిర్బంధింపబడిన ౫౦ మంది రాజకీయఖైదీలు సికింద్రాబాదుకు గొనరాబడిరి.

(హెచ్: ఎన్)

స్వదేశీలీగుమార్పు

ప్రస్తుతము స్టేషన్ రోడ్డునందలి డాక్టరు మేజరు నాయుడుగారి గృహమునందుగల స్వదేశీలీగు కార్యాలయము యీ ౨ ౩ దినములలో రెసిడెన్సీబజారునకు మార్చబడును.

(హెచ్. ఎస్.)

ముదిరాజసభ

ఈ సభ వార్షికోత్సవము ముస్లింజగ్ వారధి వద్దనున్న కవల్ గీర్ కంపౌండులో జరిగెను. సభాధ్యక్షత వహించెను ప్రచారకులగు పండిత చంద్రభానూజీగారు ఉపన్యసించిరి. బాలురు ఖేలనములను ప్రదర్శించిరి. ప్రేక్షకులు ఉపహారములచే సత్కరింపబడిరి. ఛాయాపటము తీయబడెను.

ప్లేగువ్యాధి

ప్లేగువ్యాధి దినదినము ప్రబలుచున్నది. లాల్ దర్వాజ, అల్యాబాద, సమీపవీధులందు యెలుకలు మరణించుచున్నవి. ఘాంసీబజారు, దీనికి సమీపమునకుగల వీధులందు వ్యాధిచే బాధితులగుచున్నవారు క్యాంపులకు వెడలుచున్నారు.

పురానిహవేలిలో ప్లేగువ్యాధి మాపకలు తోచుట తోడనే తమకు తెలుపవలసినదిగా నగర కొత్వాలుగారికిని ప్లేగు కమిష్నరుగారికిని ప్రభువుగారాజ్ఞ ప్రసాదించిరి.

మాలుశాఖ

ఉన్నత న్యాయస్థానమువారి ఆజ్ఞచే సి వి లి యి నలగు సయ్యదు ఉస్మాన్ జాఫరీసా॥ ఖ్వాజా నజాముద్దీన్ సా॥ సయ్యదు మహమ్మదు కర్తాసా॥ సయ్యదు మొహియిన్ సా॥ రజ్వి, ముర్తుజా ఖాన్ సా॥ మీరు అజీజుల్లా సా॥ బ్రిటిషుఇండియాకు వెళ్ళువరకు దివాని ఫౌజ్దారీశాఖలలో నియమింపబడిరి వీరికిది నాటిలో ౩౦౦ రూప్యముల వరకు పౌజ్దారిలో శిక్షవిధించగల యధికారములను నొసగబడినవి.

శాసనసభకు న్యాయవాదులయెన్నిక

మన శాసనసభకు ప్రథమశ్రేణిగతి న్యాయవాదులపక్షమున ఇరువురు ప్రతినిధులు యెన్నుకొనబడుదురు అజార్ ౧౪ వ తేదినాడు యెన్నికలు ఉన్నత న్యాయస్థానమునందు జరిగెను ఇందు రెండుపక్షములు. మౌల్వీ ఖాజా అబ్దుల్ అజీజు సా॥ గోపాలరావుగారి దొకపక్షము. మౌల్వీ ఖలీలుల్ జమాన్ సా॥ బారిష్టరు, ఎం. లక్ష్మీనరసయ్యగారి దొకపక్షము ఎన్నికలకు నిలిచెను. న్యాయవాదుల సమ్మతులు న్యాయమూర్తి నవాబు జాజియార్జంగుబహాదురు యాధిపత్యమున గైకొనబడెను. అందు ఖాజా అబ్దుల్ అజీజు సా॥ కు ౩౪౭ సమ్మతులును, గోపాలరావుగారికి ౨౪౪ సమ్మతులును, ఖలీలుల్ జమాన్ సా॥కు ౧౭౭ సమ్మతులును, ఎం లక్ష్మీనరసయ్యగారికి ౧౬౬ సమ్మతులును, వచ్చెను. ఇందుచే మొదటిపక్షమే యెన్నుకొనబడినట్లు ప్రకటింపబడెను. నవాబు జాజియార్జంగు బహాదురు ఎన్నుకొనబడిన వారిని ప్రశంసించిరి. తరువాత ఖాజా అబ్దుల్ అజీజు సా॥ గోపాలరావుగారు న్యాయవాదులందరికి కృతజ్ఞత తెలిపిరి. తరువాత ఉపాహారవిందుజరిగెను.

[ఎచ్. ఎన్]

హిందూ యువజన వలంటీరు కోర్సు

ఈసభయొక్క దసరాసమావేశము గత శుక్రవారము నాడు చార్కమాన్ వీధిలోని సుఖభవనమునందు శ్రీమాన్ పద్మరాజు ... యొద్దుగారి యాధిపత్యమున జరిగెను. ఇందు శ్రీయుతులు రామచంద్రరాయుడు, వినాయకరావు బ్యారిష్టరు గార్లు యుపన్యసించిరి.

(ఎచ్. ఎన్.)

మహారాజా బహదురు పర్యటనము

మహారాజా సర్ కృష్ణప్రసాదు బహాదురు వరంగల్లు కరీంనగరు, ఆసిఫాబాదు, జల్లాల పర్యటన కార్యక్రమము గతసంచికయందు ప్రకటించియుంటిమి. కాని అందు కొన్ని మార్పులు చేయబడినవి. మార్పుచేయబడిన కార్యక్రమము దిగువ విధముగ గలదు.—

అక్టోబరు ౭	౫-౨౫ సికింద్రాబాదు నుండి వెడలు
,,	రాత్రికి ఖాజీపేట లుట
,, ౩	ఖాజీపేట
,, ౪	మొలుగు రాత్రికి ఖాజీపేట
,, ౫, ౬	ఖాజీపేట
,, ౭	ఖాజీపేటనుండి ౧౨-౭ గం॥ లకు బయలుదేరి ౩-౪౫ సికింద్రాబాదు
,, ౮	ప్రభుత్వ సమావేశము ౩-౩౦ రాత్రి ౯-౪౫ సికింద్రాబాదునుండి వెడలి రాత్రి ౧౨-౨౫ కు ఖాజీపేట
,, ౯	రామగుండమునకు పెద్దపల్లి అటనుండి కరీంనగరము మరల పెద్దపల్లికి
,, ౧౦	పెద్దపల్లినుండి కరీంనగరు అటనుండి పెద్దపల్లి
,, ౧౧	పెద్దపల్లి
,, ౧౨	పెద్దపల్లి ౩ గంటలకు వెడలి ౫.౧౫కు ఆసిఫాబాదు రోడ్డు
,, ౧౩	ఆసిఫాబాదు అటనుండి ౫ గంటల వాక్డి ౬-౩౦ కి రాజూర.
,, ౧౪	రాజూరనుండి రెండు గంటలవరకు సిర్పూరు
,, ౧౫	సిర్పూరునుండి జనగామ భువనగిరిలో నిలుచుచు సాయంత్రం సికింద్రాబాదు.

ఆదిహిందూ జట్టుల వ్యాయామ ప్రదర్శనము

గత దసరాపండుగనాడు వివేకవర్ధని హైస్కూలు పండిత కేశవరావుగారి అధ్యక్షతను జరిగిన వ్యాయామ పోటీ పరీక్షల యుత్సవములో కృష్ణారెడ్డిపేటనుండి వచ్చిన ఆదిహిందూ (మాష్ట్రీ) వ్యాయామ మండలివారు చూపిన కత్తిసాము, బాకుల మల్లయుద్ధము అత్యంత శ్లాఘనీయముగ యుండెను. వారి ఈటెలకు జబుకులును (అవలీలగ త్రిప్పుచును) రెండువైపుల మొనలుగల బాకులును, పట్టాయును సాహసిక కరవాలముయొక్క యుద్ధనైపుణ్యమును మానవగ్గి యుండెను.

ప్రాచీనకాలపు వివిధ సాముచిద్యలు హిందువులు [ఇంద్రపక్షము వారు] మరచిపోవుచున్నను, ఆదిహిందువులు (బలిపక్షము వారు) వాటిని తమవిద్యను పరంపరగా శ్రద్ధతో నిలుపుకొనుచున్నందులకు వందనములు. హిందూ ఆదిహిందూ [సురాసుర] యుద్ధము వెనుకటికాలమున జరిగినట్లు ఇతిహాస గ్రంథకర్తలగు రమేశ చంద్రదత్తుగారు ప్రకటించిరది నిజమని దేలుచున్నది.

(విలేఖరి)

ప్రధానమంత్రులగు సర్ కిషన్‌ప్రసాదు బహాదురు తను జాగా సకోలపయనుండి ఈ నెల ౯ వ తేదివాడు విచ్చేయుదురు. వీరింతవరకన్న దును యిచటికి వెళ్ళలేదట. అందుచే వీరిచట ఘనముగ స్వాగత మొసగు ప్రయత్నములు గావింపబడుచున్నవి. వీరచటికి వెళ్ళువరకు వీరి ముఖ్యమిత్రులగు సుందేరావు గారు గూడ పోవుదురు

(హై॰ న్యూ॰ స)

ఆంధ్ర రోవర్సు

ఆంధ్రరోవర్సు స్కౌటు సంఘమువారి ద్వితీయ వార్షికోత్సవము ౧౬ వ తేదివాడు రెడ్డిహాస్టలునందు జరుగనున్నదని తెలియుచున్నది. పలువురు స్కౌటుద్యమాభిలాషులీ సభయందు పాల్గొననున్నారు

[హై॰ న్యూస]

హైస్కూలు సిటీ

హైస్కూలుసిటీ (జూదశాల) నగరమునుండి పోవుటకు ప్రయత్నములు గావించుచున్నది. ఇంతియకాక ఇటీవల ఇలాకాలో నూతనముగ స్థాపింపబడిన జూదశాలలన్నియు నాశ్రితేయబడునవియు తెలియుచున్నది,

[హై॰ న్యూ॰]

స్వదేశీలీగు

పై సమితియొక్క యాజమాన్యమున ౧౦ వ అక్టోబరు ౧౯౩౦ (ఫిబ్రవరి ౧౩౪౦) శుక్రవారమురోజున సాయంత్రము ౪ గంటలకు భారతదేశ దారిద్ర్యము నిరుద్యోగసమస్య అను విషయముపై ఈ క్రింది మహాశయుల ఉపన్యాసములు జరుగును

శ్రీ రాంచంద్ర నాయకుగారు బ్యారిస్టరు
శ్రీ మా. హన్మంతరావుగారు వకీలు
శ్రీ మ ఫజుల్లురహమాన్ గారు
శ్రీమతి మిసెస్ ... గారు అధ్యక్షతవహించెదరు.

కల్లునారాయి పక్రేతల మొర

హైదరాబాదు సికింద్రాబాదు ఈడిగవాండ్లు సుమారు ౫౦౦ మంది అబ్కారీ తాలూకాదారు గారి నూతన ఆజ్ఞ గురించి మహారాజా బహాదురు వద్ద మొరపెట్టుకొనిరి. ఈ సంవత్సరము కొన్ని నూతన నిబంధనల ఒప్పుకొని సంతకము చేయుటకై కోరగ వారు నిరాకరించిరి వీరు అక్టోబరు ౨ వ తేది మహారాజాబహాదురు గారివద్ద ఫిర్యాదుచేసిరి మహారాజా బహాదురు ప్రభుత్వసభలో దరఖాస్తు పెట్టుకొనుటకై సెలవిచ్చిరి. అందుచే వీరందరు బొగ్గులకుంటలో సమావేశమయి ప్రభువుగారివద్ద దరఖాస్తు పెట్టుటకు ప్రయత్నించిరి కాని విఫలులైరి. ఈ వారము ఒరుగు ప్రభుత్వసభయందు దరఖాస్తు పెట్టుకొనదలచి యున్నారు,

సలాబత్‌జా బహాదురు

వీరు రేపు అర్థిక శాఖా కార్యాలయమును దర్శించెదరని తెలియుచున్నది.

చంద్ర గ్రహణము

నిన్నరాత్రి సుమారు ౧౨ గంటలకు చంద్రగ్రహణము పట్టెను. రాత్రి ౧ గంటకు విడిచెను

ఆర్యసమాజ ప్రచారకునికి జుర్మానా

స్థానిక ఆర్యసమాజ ప్రచారకులగు పండిత వెంకటదేవుడుగారు తుపాకులు మొదలగునవి తెచ్చుటచే సుంకపుశాఖవారు పట్టుకొనియుండిరి ఈ కేసుపై విరు విచారింపబడిరి రు ౭౫ జుర్మానా విధింపబడెను అందుచే వీరిప్పుడు ప్రచారకపదవినుండి తొలగింపబడిరి

కోర్టుఅప్పు వాపసు

గులాం గౌసుఖాన్ సా॥ గారు రాయచూరు పోయి వాపసు వచ్చియున్నారు

ఆసుపాయుల అభియోగము

సాయంగాల పనస్పర్యాయమూర్తులగు మౌల్వీసయ్యదు ఇబ్రహీంఅలీసా॥ రోడ్డు బాగుగ లేకపోవుటచే వారి మోటారుబండికి నష్టముగుట అన ౧౩౩౫ ఫ లో హైదరాబాదు పురపాలకసంఘ మూపై ఆసుపాయుల దావా తెచ్చినందుకు పాలకమహాశయులకు జప్తియుండవచ్చును. ఈ కేసు ఆబాన్ ౩౦ తేదిన మౌల్వీ అకుబ్బద్దీన్‌ఖాన్ సా॥ పార్టీలు మూడునాడులు తీర్పు చెప్పిరి మోటరు బాగు చేయించుటకు రు ౨౫౦ - ౦ - ౦ అయియుండెను కాని ఇబ్రాహింఅలీసా॥ ఈ మొత్తము మాఫుచేయుటచే ఆ సాయులక్కిరి నష్టపడినది.

ప్లేగురిపోర్టు

ఆబాన్ ౧౬ వ తేదిన నూరుఖాన్ బాజారునందు ౨ వ్యాధిగ్రస్తులై ౨ మరణించిరి ఇంతవరకు ౭౫ వ్యాధిగ్రస్తులై ౫౨ మరణించిరి.

బందోబస్తు నాశంలు

బందోబస్తు మొహతమిములుగ నున్న గులాంముస్తఫా సా॥ ఖురేషి మొహతమిము పదవినుండి బందోబస్తు అధ్యక్షులుగ ఈసంవత్సర ప్రారంభమునుండి నియమింపబడిరి. ఈ కారణముచే బందోబస్తు యుద్యోగులు వారి గౌరవార్థము నిన్న సాయంకాలము ౫ గం అకోక పథ సమావేశపరచిరి. సభకు సుమారు ౫౦ మంది బందోబస్తు యుద్యోగులును, ఇతర ప్రముఖులును విచ్చేసిరి వీరిని పుష్పమాలచే నలంకరించి సభానంతరం సభా ఫోటో తీయబడెను. తరువాత కొందరుద్యోగులు వీరి కార్యదీక్షతను ప్రశంసించిరి. పిమ్మట ఆ యుద్యోగులలో నొకరు వారిని ప్రశంసించుచు కొన్ని గీతములను పఠించి వారికి స్వాగతపత్రము నొసంగిరి. పిమ్మట వీరు తమ కృతజ్ఞతాసూచక యుపన్యాస మొసగుచు గత పదిహేను సంవత్సరములకంటె నిప్పుడు బందోబస్తుశాఖ యొంతయో వృద్ధిజెందినదనియు ఈశాఖయేకాక దీనికి సంబంధించిన మాలుశాఖకూడ దినదినాభివృద్ధి గాంచుచున్నదనియు, ప్రతీవత్సరమును వీనియాదాయము నందభివృద్ధి గలుగుచున్నదనియు, ముందుకూడ నిట్లే జరుగునని యాశించుచున్నామనియు నుడివిరి. అరుగంటలకు సభ ముగిసెను.

[హై॰ న్యూ॰ స]

పరశురామ ప్రీతి

నిజామాబాదులో ఇటీవల ... రెండు గోపాలు పర్నశాలలు భస్మీపటలమాయెను. ప్రాణనష్టము కలుగలేదు దీనిచె ఒక లక్ష రూపాయల నష్టము కలిగినదని అనుకొనబడుచున్నది.

మహారాజాబహాదురు

మహారాజా సర్ కిషన్‌ప్రసాదుబహాదురు ఎమినెన్స్ వరంగల్లు కరీంనగరు ఆదిలాబాదు జిల్లాల పర్యటనముపై నిన్న సాయంత్రము ౫_౩౦ గంటలకు బయలుదేరిరి వీరు సికింద్రాబాదుస్టేషనులో రైలెక్కిరి. ప్రభుత్వాధికారులు వీరిని సాగనంపుటకై స్టేషనుకు వచ్చిరి.

సఫాయి శాఖోద్యోగుల నిరంకుశత్వము

గతవారమందు కంటాగోనుమనముగల మున్సిపాలిటీ మొహల్లా వీధియందు కొందరు గృహ యజమానులు గృహపన్నుకట్టకుండిరను కారణమున కిరాయదారులపై సఫాయి శాఖోద్యోగులు తమ నిరంకుశత్వమును వెలిబుచ్చిరి.

ప్రథమమున సఫాయిశాఖవారు గృహయజమానులకు పన్ను చెల్లించుటకు నోటీసు పంపిరి. ఈ నోటీసుపై వీరు లక్ష్యముచేయకుండుటచే వీరియాస్తి స్వాధీనపరచుకొనుటకు ఈశాఖ ఇన్స్పెక్టరు కాజనొసగుటచే వారువచ్చి గృహకిరాయదారులు యాస్తి స్వాధీనపరచుకొనుటకు తలంచి వారికి చెప్పిరి. కాని వారు తమరిచ్చె ని వారంటు చెల్లదనియు, నది గృహ యజమానునిచెంతనే చెల్లునియు నెంతయో చెప్పిరి ఇంకపైవారు వెడలిరి

ఈ వీధియందు ఒక కిరాయి యింటియందు నొక స్త్రీ కుటుంబము నివసించియుండెను. ఆ యింటి యజమానికూడ సఫాయివారికి కొంతపన్ను ఇవ్వవలసి యుండుటచే స్త్రీ యాస్తినంతయును స్వాధీనపరచుకొనిరట.

అతియాత్ గస్తీలు

౧౩౦౭ ఫ నిషాన్ ౪ గస్తి ప్రకారము దావేదారు లేక బనాం దావేదారు అని విజ్ఞప్తి జారీచేయబడునుండెనో దాని అర్థము అతని జన్మాంతమువరకేకాదు. ఇట్టి ఆస్తి గూర్చి వారిసత్వపు కోర్టువాదు జరిగినపుడు యాస్తిని జప్తుచేయక ౧౩౦౮ ఫ. నిషాన్ ౬ గస్తీ ప్రకారము యాస్తి యొక్క తఖ్తాచేసి మందారికై పంపవలయును.

౧౩౩౧ ఫ, నిషాన్ ౩౪ గస్తి జారీచేయబడినపిమ్మట ఇట్టి ఆస్తి మంజూరు యందు అధికారమెవరికుండునని ప్రశ్న బయలుదేరెను దీనిగురించి ౧౩౩౭ ఫ. నిషాన్ ౨౨ గల గస్తి జారీచేయబడినది. దాని ప్రకారము ఆస్తికి సంబంధించిన తక్తాలు సదరు మే సర్కారుకే పంపవలయును, కాని అతియాత్ శాఖాధ్యక్షులు ఈ గస్తిని రద్దుచేయవలయునని విన్నవించుకొనిరి. అందుచే ప్రభుత్వసభయందు ఆలోచన జరిగి ప్రభువుగారికి విజ్ఞప్తి పంపుకొనబడెను, దానిపై మహాఘనత వహించిన నిజాం ప్రభువుగారు ఇట్టి ఆస్తిని జారీచేయు అధికారము ౧౩౩౧ ఫ. నిషాన్ ౪ గస్తి ప్రకారము అతియాత్ శాఖాధ్యక్షులకే నుండవలయుననియు కాని ప్రతివారు ... ప్రతి ... రు ౧౨ ... దగ్గించవలయుననియు ఆజ్ఞ ప్రసాదించిరి.

వివిధవార్తలు

అబ్దుల్ అజీజుగారిపై తుపాకులుగాల్చుట.

లాహోరు పోలీసు సూపరింటెండెంటులగు అబ్దుల్ అజీజుసా॥ తమ యుద్యోగస్థలమునుండి యింటికి తిరిగివచ్చుచుండగ మధ్యలోకొత్వాలుసమీపమున కొందరు దుండగులు పొదలచాటునుండి ఆకస్మికముగ వీరిని గురిపెట్టి తుపాకులు కాల్చిరి కాని ఆయుధముదెబ్బలు వృథాపోయెను అకొకాల్పు మోటారుడ్రైవరు కుడిభుజమునకు గాయపరచెను. అజీజుసా॥ కెట్టి అపాయము కలుగలేదు. వీరు లాహోరుకుట్రకేసు విచారణయందు ముఖ్యనివారణ కర్తలుగనున్నారు. ఆయుధుడు దుండగీడ్రు పొదలచాటునుండి ౧౨ సార్లు ప్రేల్చిరని పోలీసువారు ప్రకటించిరి. మొదటి ప్రేల్పుశబ్దము వినినతోడనే డ్రైవరు మోటారుఇచ్చు ఆపియుండెను ... మోటారును వడుపుచుండెను లోపలయున్న అజీజుసా॥ తను చుట్టుముట్టున్నని వినినతోడనే సమీపమునందుగల పోలీసు స్టేషనుకు పరుగెత్తెను. పోలీసువారు గాయమునొందిన డ్రైవరును ఆసుపత్రిలో చేర్చిరి. విచారణ జరుగుచున్నది. ఇంతవరకు యెవరును పట్టుబడలేదు.

౭౫ సంవత్సరముల వృద్ధస్త్రీ అరెస్టు

గుజరాతు రైతులను భూమిశిస్తుకట్టుటకై పోలీసువారు పలువిధముల బలవంతపరచుచున్నారు గ్రామములందు పోలీసువారు దౌర్జన్యము సలుపుచున్నారు అభ్వాయను గ్రామమునకు సీతారాంయనువారి నాయకత్వమున ౨౫ పోలీసువారుపోయి బలవంతముగ కొందరి గృహద్వారములను పగులగొట్టిరి కొందరిని పట్టుకొనిరి. ఒక యింటియందు ౭౫ సంవత్సరముల వృద్ధస్త్రీని అరెస్టుచేసిరి,

ఆర్డినెన్సు ఉల్లంఘనము

మారతు యుద్ధసంఘము వారు రాబోవు ఆదివారమునాడు దసరారోజునకే మరల ఆర్డినెన్సులయుల్లంఘించుటకు సమకట్టియున్నారు.

బొంబాయి హరతాళము

అక్టోబరు ౪ వ తేదిన రౌండుటేబిల్ సభయందు పాల్గొనుటకై వెడలుచున్న ప్రతినిధులకొరకు అసమ్మతి తెలుపుటకై కాంగ్రెసు యాజ్ఞ ననుసరించి బొంబాయి ప్రజలు హరతాళముచేసిరి అన్ని దుకాణములును కార్యాలయములును బజారులను మూయబడెను,

లేబరుప్రభుత్వము సామ్రాజ్యమునొక పోలీసు దళము

లండనునగరమందు అక్టోబరు ... జరుగు కార్మికపక్షపు సమావేశమునందు రౌండుటేబిల్ సభకు విచ్చేయు భారతీయ ప్రతినిధులతో యీ దేశముయొక్క ప్రస్తుత స్థితిగతులగూర్చి విచారింపబడును.

కన్సర్వేటివుపార్టీ తరఫున సదరు హార్వర్డు సామ్యూల్ లార్డురీడింగు గార్లు నుండెదరు. లేబరు, స్వాతంత్ర్య పార్టీల తరఫున నెవ్వరునురారు. లేబరుపక్షమునుండి ప్రభుత్వసభ్యులె రౌండుటేబిల్ సభయందుండెదరు లేబర్ సంఘాధ్యక్షులు తమ సభ్యులు పాల్గొనవలెనను సంతోషము వెలిబుచ్చుచు కాంగ్రెసువారు పాల్గొననియెడల మేముకూడ పాల్గొనియుండెదమని వారమును తెలిపిరి. మాక్స్‌టన్ గారికి రౌండుటేబిల్ సభజరుగుప్రదమున జరుగునాటికే ఇండిపెండెంటు లేబరుపార్టీ నాయకుడుగుటనిన్ని భారతీయదేశముగురించితీర్మానము గావించిరి.—

".. ఈ సభవారు హిందూదేశము తమరాజకీయ స్వాతంత్ర్యముకై పోరాడుచున్నందులకు అభినందించుచున్నారు వారి హక్కులను, స్వాతంత్ర్యమును అంగీకరించుచున్నారు ఈ హక్కులను ప్రతిపాదించుటకై జరుగుచున్న పోరాటము సమరాను కంకణసత్తి ... స్థాపితేకముగ అభివృద్ధియందు గమనమని తలంచుచున్నారు

లేబరు ప్రభుత్వము అరంభదశలో యీవిషయము అంగీకరించనందులకు చింతిలుచున్నారు.

ఆ భారతీయ ప్రతినిధులతో మాట్లాడిన పిమ్మట సర్వస్వాతంత్ర్యమును అంగీకరించుట ఆ రాజకీయఖైదీలు విడిచి వారితోడి సమభిప్రాయము తెలుపుటు.

ప్రభుత్వమును నణచ ద్రోహముగావది శాసనోల్లంఘనమేయని ప్రభుత్వమును దాని ప్రయత్నములను లేబరుపార్టీవారు కఠినముగ ఖండించుచున్నారు.

ప్రస్తుతము ప్రభుత్వము చెలాయించుచున్న నిరంకుశాధికారము తొలగించుటకును, రాజకీయ ఖైదీలవిడుదల గావించుటకును విదేశీయుల స్వత్తుల పరిపాలనాధికారము భారతీయుల కొసంగుటకును భారతీయులతో సంధిచేసుకొనవలయునని ఈ సభవారు లేబరు ప్రభుత్వమును కోరుచున్నారు.

రౌండుటేబిల్ సభా ప్రతినిధులు

"సైమనుకమిషన్ ఆఫ్ ఇండియా" అను మేయర్ సభలో డాక్టరు మూంజీ మహాస్త్రీ రౌండుటేబిల్ ... వెడలిరి...

పాన్వేల్ దురంతము

బొంబాయి ప్రభుత్వ ప్రకటన

పాన్వేల్ దురంతములగూర్చి ఇప్పటివరకు సంపూర్ణ సమాచారము రాలేదు. కాని ఇప్పటివరకు ప్రజలు తెలిసికొ[illegible] ప్రచురింపబడినది. ప్రస్తుత దురంతములకు పూర్వము [illegible] నరికి వేయబడెను. కాని సెప్టెంబరు ప్రారంభమువరకు కాంగ్రెసు ప్రచారము జరుగుచుండెను. పాన్వేల్ వనములందు సెప్టెంబరు [illegible] ధర్మదీక్ష [illegible] గడ్డిమాత్రమే కోయబడెను. ఇందుచే [illegible] కాంగ్రెసు వలంటీరు అరెస్టు చేయబడెను. కాని ఇతర [illegible] సుమారు ౧౦౦౦ చెట్లు నరుకబడెను. సెప్టెంబరు ౧౧–౧౨ తేదీలందు చర్నర్‌లో రెండువందలు [illegible] కాని కొలది [illegible] సంపూర్తిగా [illegible] సత్యాగ్రహము [illegible]. సెప్టెంబరు ౧౫ వ తేదీ [illegible] చెదరగొట్టబడిరి. ఇద్దరు సైనికులరెస్టు చేయబడిరి. తరువాత కాంగ్రెసు వారు ప్రచారము ఆరంభించిరి. సెప్టెంబరు ౨౦ తేదీ [illegible] వివిధ స్థలములందు [illegible] ప్రకటన గావించిరి. ఆ స్థలములందు ఎట్టి కల్లోలము జరుగలేదు. కాని పోలీసువారు [illegible], చర్నర్ స్థలమునందు [illegible] ఉంచబడెను.

చర్నర్ పాన్వేలునకు ౧౫ మైళ్ల దూరమున గలదు. దురంతములు జరిగిన వనము చర్నరునకు మైలుదూరమున గలదు, గట్టువద్ద మయిదానము గలదు,

గత దాదులలో సత్యాగ్రహులు యూరేగింపుతో సమీపవనములోని మయిదానమునందు ప్రవేశించిన [illegible] యుపన్యాసము జరుగుచుండెను. సెప్టెంబరు ౨౫ వ తేదీవారు ఇటుల జరుగలేదు. గ్రామములలో యూరేగింపు ప్రయత్నములు జరుగుచుండగనే కొందరు సత్యాగ్రహులు వనములోనికి జొచ్చిరి. ఇంతలో మామలతుదారు ఇన్స్పెక్టరు అలికా మరియితర వ్యక్తులు [illegible] వనము వైపు యూరేగింపు సహితముగా వచ్చిరి. ఆ మయిదానమునకు వచ్చుటకు ముందే యుద్యోగులు పూర్వము జరిగినట్లే యుపన్యాసములు జరుగనను విశ్వాసముతో అచట నిలచిరి ఇది జరుగుటకు పూర్వమే వృక్షములను నరుకుట ప్రారంభమయ్యెను ఎట్టి యుపన్యాసమును జరుగలేదు తోడనే యూరేగింపు సభ్యులు వనములోనికి వెళ్ళిరి. మామలతుదారు మయిదానములో నిలువబడి యుండెను మిగిలిన యుద్యోగులు వనములోనికి వెళ్లిరి. వృక్ష వినాశకులను అరెస్టుచేయుటకు ప్రారంభించిరి. ఇన్స్పెక్టరు ఎందరినో అరెస్టుచేసి వారిని పోలీసు వెంట మయిదానమునకు బంపెను, ఈ సమయమునందే వనమునందు కల్లోలము ప్రారంభమయ్యెను ఈ కలవరమును [illegible] మామలతుదారు ఇన్స్పెక్టరు వద్దకి వెళ్లుచుండెను అరెస్టు చేయబడిన వారిని [illegible] మామలతుదారు ఇన్స్పెక్టరు నిర్బంధితులను [illegible] పంచునామా చేసెను, మామలతుదారు ఇన్స్పెక్టరువద్దకి వచ్చువరకు కల్లోలము మరింత హెచ్చెను పర్వతముపై నున్న యుద్యోగులు ఈ కలవరమును [illegible] పర్వతము నుండి క్రిందికి జొచ్చిరి.

కొన్ని ప్రజలు [illegible] కొట్టుడు అని వారు కేకవేయగా, వారిలో కొందరు వెంటనే [illegible] భూమిపై పడద్రోసిరి అయినను పోలీసు జవానులు [illegible] కొండక్రిందికి గొంపోయిరి. [illegible] సత్యాగ్రహ [illegible] కొన్ని [illegible] నిర్బంధితులు [illegible] తప్పించుకొనిరి.

కాంగ్రెసు వలంటీరు అధికారులను రక్షించుట

సంపూర్ణము [illegible] గ్రహించిన కాంగ్రెసు వలంటీరులు మామలతుదారు పోలీసుల చుట్టును ప్రాకారముగ నేర్పడి వారిని కొండక్రిందివరకు నడిపించిరి.

ఇన్స్పెక్టరు [illegible] కాంగ్రెసు వాలంటీరు [illegible] మిగిలిన నిర్బంధితులుకూడ గుంపులోని ప్రజలచే [illegible] విడిపింపబడిరి

పోలీసు దళములోనివారు సాయుధులగు హెడ్ కనిస్టేబిలుయొక్క యాజ్ఞకొరకు [illegible] మయిదానమువైపుగా [illegible] కాని వారు కొంత దూరము పోవునప్పటికి [illegible] వారిపై రాళ్లను కఱ్ఱలను విసరబడినవి

హెడ్ కనిస్టేబిలుయొక్క యుత్తర్వు

స్థితిగతులు విపరీతముగ నుండుటను గాంచి హెడ్ కనిస్టేబిలు ప్రాణములను సంరక్షించుకొన వలసినదిగా జవానుల కాజ్ఞాపించెను అంతట పోలీసులు ౨౦ రవుండ్లు (షాట్లు) తుపాకులను గాల్చిరి వీనిలో నొకటి ప్రమాదవశాత్తు మామలతుదారునకు తగిలి యాతని ప్రాణముల గొనెను ఈ యధికారి [illegible] గలిగియుండలేదు.

చిన్న పోలీసుదళమే యింతటి యనేక కష్టములను లోనగుచు గ్రామమువైపునకు మరలి నడువసాగెను.

కొంతసేపటికి [illegible] పోలీసులు చిర్నార్ గ్రామమువారిని చేరి వీరిలో సైనికులు [illegible] యుండిరి. ఇచట నొక చిన్న [illegible] చేరెను. ఆత్మ సంరక్షణార్థము మూవురు తుపాకులను గాల్చిరి. గుండొకటి సమీపమున నిలుచుండిన మనుష్యునికి తగిలెను. పిమ్మట గుంపు చెదరిపోయెను.

పోలీసులు కాల్చక తప్పినది కాదనుట

తప్పని సరియగు వరకు, ఆత్మసంరక్షణ నిమిత్తమయి వారు తుపాకులను గాల్చియుండలేదు వారు వెట్టిగాగాని విపరీతముగా గాని కాల్పులను సాగించియుండలేదు. ౩౫౦ తూటాలు మందుగుండు సామగ్రితో బయలుదేరినారు. ౧౫౦ తో మరలిరి

ప్రభుత్వమువారి యంచనా

మామలతుదారు ప్రమాదవశమున [illegible] ఇరువురు హెడ్ కానిస్టేబిలును కానిస్టేబిలొకడును, [illegible] గుంపుచే చంపబడిరనియు, ఇరువురు గ్రామస్థులు చంపబడిరనియు, ప్రభుత్వమువారి అంచనా.

రామప్పగుడులు

శ్రీ శేషాద్రి రమణకవులు

రామప్పగుడులను బాగుచేయించుటకు నిజాము దొరతనమువారు పదివేల రూపాయలు కర్చుపెట్టుట మిగుల సంతోషకరమగు వార్తయే. ఎన్నియో శిథిలములైయుండి నయాంధ్రశిల్ప దేవాలయములపయి దొరతనమువారి దృష్టి [illegible] యొక్క విధముగా నాంధ్రుల యదృష్టమువలన్ను ఈ యవకాశమును పురస్కరించి యానిర్మాణమును గుర్తించిన విశేషములు శిథిలములను బాగుచేయుటలో దొరతనమువారు ప్రత్యేకముగ జూపవలసిన శ్రద్ధనుగూర్చి కొంచెము తెలుప దలంచితిమి.

రామప్పగుడులను వరంగల్లునొద్దనుండి [illegible] ప్రత్యేకించి [illegible] జనసంచారమంతగా లేనియరణ్యమధ్యమున నీరామప్పగుడులుకలవు. ఇందలి శిల్పములను నిజాము దొరతనమువారు మాడి [illegible] ఇంక కొందరు పాలెంపేట్టశిల్పము అని ప్రకటించిరి. ఈగుడులకు సమీపమునందుండు పల్లెపేరుతో వారు వ్యవహరించి యుందురు. అంతియకాని ఆయామునకు పాలెంపేట్టకును సంబంధము లేదు.

రామప్పగుడులు ఒక విశాలప్రదేశమున గట్టబడిన మూడు గుడులు చుట్టును ఎత్తగు గట్టున విశాలము [illegible] కలదు. ప్రహరిలోనున్న ఆలయములు మూడింటిలో మధ్యగల యాలయమే విఖ్యాతియైనది [illegible] ఆలయములు; [illegible] అందు శిల్పము లేదని చెప్పవచ్చును. మధ్యగల శివ ఆలయమును రామప్పగుడి యనియెదరు [illegible] అలయము కట్టించినది [illegible] గోత్రీయుడగు రుద్రసేనానియని శాసనమువలన బోధమగుచున్నది. ఆలయము శివాలయము. ఈ వర్ణితిలో రామప్పగుడులనుటకు కారణము [illegible] అచట యవనాగరపలు కట్టిన [illegible] యీపేరు ఏర్పడినదని చెప్పిరిగాని యది యంగీకరింప దగినది కాదు.

రామప్పగుడి (మూడుగుళ్లలో మధ్యనున్నది) ఇంచుక మెరుపురంగుగల సామాన్యశిలతో మిగుల చెక్కబడి [illegible] దాదాపు అలయము పానవట్టమును బోలి యుండును. తక్కిన యాలయములయందు [illegible] నందీశ్వరుడు ఆలయములోపలనే యిమిడి యున్నాడు. అందుచే నందిపయిగా [illegible] [illegible] వేటికి [illegible] యున్నవి. హనుమకొండ దేవాలయమువలెనె రామప్పగుడి [illegible] [illegible] ఆలయములోని మండప స్తంభములందును [illegible] [illegible] [illegible] అనేక ప్రతిమాలంకారములు [illegible] విగ్రహములు [illegible] [illegible] శిల్పపరిశ్రమలో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] విగ్రహములు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] విగ్రహములు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఆ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] శిల్పము [illegible] హనుమ [illegible] [illegible] [illegible]

ఆలయమునందలి కొంతభాగము కప్పబడియున్నది. దీని సవరించుట యత్యావశ్యకము. ఆలయావరణలోపలి [illegible] [illegible] చిన్న మాలిని సరిచేయవలసి యుండును. ఆలయముపై కను [illegible] చేటునకు [illegible] కాలువ [illegible] [illegible] [illegible] యుండుటకు రామప్పగుడులలోని [illegible] చెప్పగా మేము వినియున్నారము. స్వయముగా మేమీ యాత్రను [illegible] ఇదియే సత్యమే [illegible] [illegible]

రామప్పగుడులకు [illegible] [illegible] [illegible] కాకతీ గలయు ఇందలి జలాధారములైన చెరువలో భూమి సాగుబడిగుచున్నది. [illegible] ప్రదేశమని [illegible] వారు. ఇచటిభూమి సాగుచేయదగినంత [illegible] ఇందుచే [illegible] సస్యములు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సామాన్యముగు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చేయదగిన రామప్పగుడులకు [illegible] చాల [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చరిత్రకు [illegible] చాల అమూల్యమైనది [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] భాగము చెడినది సమీప ప్రదేశములలో [illegible] గుడులున్నవి. [illegible] గల శిల్పములు [illegible] [illegible] [illegible] శాసనములు శిల్పములున్న గావంపలయును [illegible] [illegible] పండితారాధ్యులవారి విగ్రహము ఒక గోడపయి చెక్కబడియున్నది. [illegible] యత్యావశ్యకము.

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సంబంధము [illegible] [illegible] ప్రకారము [illegible] [illegible] కర్తవ్యముక్రింద నిత్యనైవేద్య దీపారాధనలతో నొప్పచుండుట యొక్క విశేషము.

గోలకొండ బుక్ డిపో

౧	రెడ్డికుల నిర్ణయచంద్రిక	౧-౮-౦
౨	సంఘోద్ధరణము	౦-౯-౦
౩	పంచముల చరిత్ర	౦-౪-౦
౪	భారతీయ స్త్రీ ధర్మములు	౧-౮-౦

ఈ నాలుగు గ్రంధములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ జీడికంటి రామశతకము ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయవ్యాధి ౫ కృష్ణాలహరి మొత్తము ఒక రూపాయి పుస్తకములుచితముగ నివ్వబడును. తపాల ఖర్చులు వేరు.

క్లాస్సుకు మాలియ్యతులు నూటికి రు ౩ లు

గోలకొండ బుక్ డిపో
౧౦౦౫, త్రూపుబజారు హైద్రాబాదు (దక్కన్)

స్నానపానసహిత సుదర్శన హోటలు
(Sudershan Hotel)
అఫ్జల్ గంజ హైద్రాబాదు

విశాలమైనగదులు, పరిశుభ్రమైన రుచికరమగు భోజనము నగరమునకు మధ్యన ఆఫీసులు. కార్యాలయములు, పాఠశాలలు, మార్కెట్టులు బజారు మొదలగునవి అందుబాటులో గలవు. ఒకసారి దర్శించిన అన్నియు విశదము కాగలదు. ధరలు అతిచౌక. వెంటనే వివరములు కనుగొనుడు.

మేనేజరు

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1	జి. ఆర్. మూర్తి	లింగంపల్లి
2	నా. గౌరీశంకరవర్మ	రెసిడెన్సీబజారు
3	కాళిదాసు బి పురోహిత్	,,
4	గీ. యూసుఫ్ మొహమ్మద్ ఖాస్త్రరు మసీదు ఎదుట	గౌలిగూడ
5	భవానీ అండుకో నల్లగొండ	

గోలకొండ పత్రిక
త్రూపు బజారు హైద్రాబాదు దక్కన్.

సంవత్సరము చందా

	రు.	౭-౦-౦
అర్ధ	,,	౩-౧౨-౦
విడి పత్రిక		౦-౧-౪

Printed and Published by G. Ramakrishna Reddi at Golkonda PowerPress, Hyderabad, Dn Editor K. Balakrishna Reddi